# మన తరము యొక్క బాధితులా?

# (లేక)

# వాక్యంలోని దృఢనిర్మాణమా?

## VICTIMS OF OUR TIMES? OR STALWART IN THE WORD?

"సంఘము" అను పేరు మీద ఎన్నో నిర్మాణములను మన చుట్టూ మనం చూచుచున్నాము. ఆ గోడల మధ్యనే దేవుని వాక్యం బాధపడుచున్నది. అది గట్టిది మరియు ఖచ్చితమైనది. కాదు కాని బోధకు, ఆచరణకు ఆధారమై యున్నది. కాలము గడచు కొలది సాతాను ఎంతో మోసముతో సంఘగ్రూపులు దేవుని వాక్యమును ముక్కలు ముక్కలుగా విడగొట్టి విడచిపెట్టునట్లుగా చేసి, కేవలం మనుష్యుల ఉద్దేశ్యములను మాత్రమే అంగీకరించునట్లుగ చేసినాడు.

సంఘముల కవసరమైన సహకారం లేకుండా చేసి క్రమశిక్షణను తొలగించినాడు. విశాలదృక్పథంతో ఆలోచించినట్లైతే నిజమైన క్రమశిక్షణ అనగా బోధించుట, తప్పులు కనుగొనుట, సరిదిద్దుట, నీతి మార్గములయందు శిక్షణ. సంకుచిత భావంతో చూస్తే అది సరిదిద్దుట మాత్రమే. ఈ సంకుచిత భావము విడచిపెట్టబడినది. ఇటీవల లూథరన్ విలీన భాగము ఒకటి "కృపలో పాపము చేయుట" అనుబోధను అనగా పాపములో జీవించు వ్యక్తుల (బహిరంగ వ్యభిచారులు) కూడా క్రీస్తు బల్లలో పాలు పొందుటకు అంగీకరించబడురను బోధను లేవనెత్తి యున్నది. అట్టి వ్యక్తుల పట్ల నిజమైన శ్రద్ధ వారిని క్రీస్తు బల్ల నుండి దూరముగా ఉంచును. I కొరింథీ 11:27-30 దేవుని వాక్యమును ఎవరైతే అగౌరపరచుదురో తప్పని సరిగా వారు ప్రజల పట్ల ప్రేమలేని వార్తై, ప్రేమించ లేనివారై ఉందురు.

మాకు ఒక మంచి క్రైస్తవ సంప్రదాయం ఉంది. అయితే అనేక మైన ప్రేమ రాహిత్య సంఘములలో ఈ ఆచరణ జరుగుట లేదు. ఇది ఒక "బహిరంగా క్షమాపణ" అదెట్లనగా దేవుడు ప్రకటించిన బహిరంగ పాపపుటొప్పుదల, నిజమైన పశ్చాత్తాపము మరియు పాపక్షమాపణ సహోదుల యొద్ద నుండి కూడా పొందవలెను.

అతిశయము అనుదానిని ఈ ఆచరణ గట్టిగా వ్యతిరేకిస్తున్నది. తొలగించబడవలసిన పద్ధతులేవనగా; స్వంత పనులు మాత్రమే చేసికొనుట, స్వంత వ్యాపారము చేసికొనుచూ పరుల విషయంలో జోక్యము  కలుగజేసికొనకుండుట, తీర్పుతీర్చకుండు, - ఇదంతా విచిత్రమైన "పాతబడిన బుద్ధిహీనత పడిపోవుటకు ముందు గర్వము మరియు నాశనమునకు ముందు అహంకారమును ఉండును. ఒక నిజమైన విదేయత గల, పశ్చాత్తాపుడైన పాపి వాక్యమునకు విధేయుడై ప్రజల యొద్ద క్షమాపణ పొందినవాడై నడచుకొనుచు "దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతి క్రింద దీన మనస్కులై యుండుడి." ప్రేమ 5:6 "అపహాసకులను ఆయన అపహసించును. దీనుని యెడల ఆయన దయ చూపును." సా 3:34

## ఒప్పుకోలు:

క్రైస్తవ సంఘములో దేవుని యెదుట మన పాపపు ఒప్పుకోలు నియమించబడెను మరియు మన పాపమును ఒకరితో ఒకరు ఒప్పుకొనవలెను. మీరు ఒకరి పాపమును ఒకరు ఒప్పుకొని ఒకని కొరకు ఒకరు ప్రార్థన చేసిన యెడల స్వస్థత పొందుదురు. " ఈ కార్యములను విశ్రాంతి దినమున చేసినందున యూదులు యేసును హింసించిరి. " యోహా 5:16 నిజముగా పశ్చాత్తాపము ఆత్మకును ఆత్మీయ ఆరోగ్యమునకు మేలు చేయును. అత్యున్నతుడైన (అన్నిటి కన్నా అధికుడైన) దేవుని కొరకు పరిశుద్ధ హృదయమును కలిగియుండవలెను. మన విశ్వాసములోను ఒక సహోదరునికి లేక సహోదరికి వ్యతిరేకముగా పాపం చేసిన యెజల మనము పశ్చాత్తాపపడి క్షమాపణ పొందు కొనవలెను. (60వ జశకమునకు చెందిన ఒక సినిమా లోని "ప్రేమ" అను దానితో క్షమించుము అని రాకూడదను" ఒక మాట) బాధపరచబడినవారు ఈ లోక బుద్ధి హీనతను కనుపరచగా ....... దానిని పట్టుకొని యుంజకూరి అయితే దీనికి దూరముగా ప్రేమ అనునది పాపము పట్ల హృదయ పూర్వకమైన విచారమును. దుఃఖమును కలిగియుండును. బాధపరచబడిన వారు (బాధితులు) దీనికి మారుగా పశ్చాత్తాప పడినటు వంటి పాపి దేవుని ద్వారాను, ఆసహోదరుని వలననూ క్షమింపబడెనని తెలియజేయవలెను. దేవుని చేత మనము విస్తారముగా క్షమించబడునట్లుగా మనమును క్షమించవలెను.

ఎవరైన ఒక సహోదరుడు మనకు వ్యతిరేకముగా పాపము చేసినప్పుడు మనము అతని యొద్దకు వెళ్ళి వ్యక్తి గతముగా తన తప్పును తెలియజేయునట్లుగా మనము ప్రేమ చేత కదిలింపబడవలెను. ఆ తర్వాత చెప్పిన విధముగా, ఆపాపి యొక్క (Response) జవాబును బట్టి మత్తయి 18:15-20 ప్రకారము అనుసరించవలెను. ఈ ప్రకారమయితే ఈ విషయము బహిరంగ పర్చబడునని గమనించవలెను. By Chance, మత్తయి 18వ అధ్యాయము చాలా తక్కువగా ఉపయోగించబడు లేఖన భాగమునది సుస్పష్టము. ఎందుకనగా వాక్యము "నీకు తీర్పు తీర్చబడినది అని పలుకుచున్నది.

క్రొత్త నిబంధన గ్రంథములో ఎఫెసునందు బహిరంగ ఒప్పుదలను గూర్చి వ్రాయబడి యుండుట జరిగినది. " విశ్వసించిన వారనేకులు వచ్చి, తాము చేసినవారు తెలియజేసి యొప్పుకొనిరి మరియు మాంత్రికవిద్య అభ్యసించిన వారు అనేకులు పుస్తకములు తెచ్చి, అందరి యెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్కచూడగావాటి వెలయే బదివేల వెండి రూకలా యెను. ఇంత ప్రభావముతో దేవుని వాక్యము వ్యాప్తి చెందెను. "అ.కా 19:18:20.

ఎంత యధార్థమైన "ప్రజలో" వీరు గమనించండి. ఇది వ్యక్తి గతము గాను, సంఘమునకును ఎంత ఆరోగ్యకరము. వారి సంపాదన కొరకు, పాత అహంకారమునకు అవి ఎంత విలువైనవి? ఆ అసహ్య కరమైన పుస్తకములను అగ్ని చేత కాల్చి నాశనము చేయుట అనునది వారు "అందరి ఎదుట" చేసిరి. అక్కడి ప్రజలందరికి మంత్రతంత్రములను చేయువారు ఎవరో తెల్సు కనుక ఈ చర్య సరియైనది. వారి యొక్క పూర్వపు సాతాను (పాప) మార్గముల నుండి స్పష్టమైన ఎడము (దూరం) కనిపిస్తున్నది. ఈ మంత్ర తంత్రములు క్రీస్తు వ్యక్తిత్వమునకు పూర్తిగా వ్యతిరేకమైన వని తెలిసి కున్న క్రైస్తవులు, ఈ గ్రహింపు బహిరంగ ఒప్పుదలకు దారితీసినది.

## Unity (ఐక్యత):

సమాధానముతో మనము ఆత్మయందు ఐక్యత కలిగియుండుటకు ఆతురపడవలెను .......... ఎఫెసీ 4:3-6. మంత్ర పుస్తకముల విషయములో ఎక్కడయితే బహిరంగ ఒప్పుకోలు జరిగినదో అక్కడి ఎఫెసీయులకే ఈ విషయము వ్రాతయబడింది. మనం ఎవరికి వారం ద్వీపములవలె వేరు చేయబడిలేము. మనము క్రీస్తు యొక్క శరీరములోను, సంఘము నందును భాగస్థులమై యున్నాము. కనుక ఒకరికొకరము ప్రభావితం చేయబడుచున్నాము. మన ఐక్యత అనునది అక్షరార్థము వ్రాయబడునది కాదు గాని, హృదయమునకు, మనస్సునకు మాటకు సంబంధించినది ఒక సహోదరుడు పాపము చేసి సాతాను వలలో పడిపోయినట్లయితే మరియు తరచుగా ఆవిధంగా చేస్తున్నట్లయితే దీని యందు మనం అతనిని ఖండించవలెను.

అతడు పశ్చాత్తాపపడని యెడల, అతనిని సంఘమునందు బహిరంగముగా వెలివేయవలెను. నరకంలో నున్న పశ్చాత్తప్తుడు కాని పాపియైన ఆ గలతాయి సుంకపు గుత్తదారుని వలె. అయితే అతడు పశ్చాత్తప్తుడైన యెడల, అతని పశ్చాత్తాపాన్ని సంఘము యెదుట అంగీకరించి ప్రభుని స్తుతింపవలెను. ఇప్పుడతనికి ప్రభుని యొక్క, మన యొక్క క్షమాపణ కలిగినదని నమ్ముదము.

బహిరంగ ఒప్పుదల (Repology) అనగా పాపి దేవుని యెదట, సహోదరుల యెదుట ఆపాపమును నిరాకరించి, క్షమాపణకోరి, దేవుని యొక్క, మన యొక్క క్షమాపణ పొందెనని నమ్ముటయే. "ఇతరులు భయపడు నిమిత్తము పాపము చేయువారిని అందరి యెదుట గద్దింపుము". తిమో 5:20. ఒకడు పశ్చాత్తప్తుడైనప్పుడు సంఘమునందు అంగీకరించుట అనునది ముఖ్యమైనది మరియు ఆనంద బాష్పాలతో కూడిన ప్రకటన అది.

## Purposes (ఉద్దేశ్యములు):

మొదటిగా క్షమాపణ అనునది బహిరంగ ఒప్పుదలలోని ముఖ్య ఉద్దేశమై యున్నది. (Rule of thumb) ......... సమాజమువలెనే పాపము కూడా క్షమార్హమైనదిగా ఉండవలెను. పశ్చాత్తప్తుడైన పాపి దేవుడు క్షమించెనని వ్యక్తి గతముగా నమ్మకము కలిగి ఉంటాడు. మనము ఒకరి కొకరము సభ్యులము కనుక అతడు సంఘము వలన కూడా క్షమింపబడవలెను. ఎందుకనగా దేవుని వాక్యమునకు అవిధేయముగా చేసి, సంఘముపట్ల గూడా అతడు పాపము చేసిన వాడు గనుక.

రెండవదిగా, ఇది కల్పిత వార్తలు (gossips) అణగిపోయేలా చేస్తుంది. ఇటు వంటి సంతోషకరమైన పశ్చాత్తాపమును మనము దాచియుంచి ఇతరులు తాము విషయమును ఊహించి మాట్లాడుటకు కారకులు కాగోరము. మనం ఎలాంటి వారమో మనకు తెల్సు. ఇతరుల గూర్చి చెడుగా మాట్లాడు కోవడంలో ఆసక్తి చూపుతాం. బహిరంగ ఒప్పుదల అనునది మోసకరమైన దానిని తెరవలె తొలగించి స్పష్టతనిస్తుంది.

మూడవదిగా, బహిరంగ ఒప్పుకోలు అనునది ఎవరైతే వింటారో వారి యెదుట సంఘము యొక్క సాక్ష్యము వాక్యమునందున్న ఐక్యతను ఎత్తి పట్టును. మన చుట్టూ మంచి వారివలెనటించడమే చూస్తాం.

ఎంతో గొప్ప టి.వి, సేవకుల పతనాన్ని జ్ఞాపకం చేసుకొండి. ఎంత విచారము "వ్యభిచరించవద్దని చెప్తారు వారు. కాని వాళ్ళ సభ్యులు చూడు ..... " అని ప్రజలు చెప్పుకోవడం మనము కోరము. క్రైస్తవుల మని చెప్పుకొనువారు చేయు బహిరంగ అవిధేయతను బట్టి దేవుని వాక్యం అపహాస్యంపాలగుట మరింత హీనమైన పరిస్థితి ఇది చిన్న విషయంమేమీకాదు.

## Practice (అభ్యాసము) :

పాపమెంత బహిరంగమైనదైతే, ఒప్పుకోలు, విడుదల అంతే ఉంటాయి. పాపము సంఘ కాపరికి, మరొక సభ్యునికి మాత్రమే తెలిస్తే, దాని ఒప్పుదల కొరకు అంతా బహిరంగ పరచనవసరము లేదనునది స్పష్టము. మానవుల తీర్పు అనవసరమేకాని, కొన్ని సార్లు ఆ తీర్పు పొరపాట్లు చేస్తుంది. ఒక మనిషి బాగా తిరిగి, అరెస్టు చేయబడి, అతని పేరు పేపర్‌లో ప్రకటించబడితే అది మరింత బహిరంగమైనది. ఒక అవివాహితస్త్రీ గర్భిణి అయితే అదికూడా మరింత బహిరంగ మైనది. ఇలాంటి వాటికి పశ్చాత్తాపము, బహిరంగ ఒప్పుకోలు విడుదల అవసరము.

బహిరంగ పద్ధతి కొరకు ఎఫెసీయులు కనుపరచి, అంగీకరించిన మార్గము తీసికొనవలెను. ఒక సంఘ కాపరి ఒక వ్యక్తి కొరకు మాట్లాడ గలడు. ఒక ప్రకటన బులెటిన్‌లో పెట్టగలడు. ఒక సంఘము ప్రతి సంఘ సభ్యుని యింటికీ సంబంధిత గృహ యజమానికి  లేఖ పంపవలెను. దీనియందు మనకు స్వాతంత్ర్యము కలదు.

దేవుని వాక్యము నుండి, మనము బహిరంగ ఒప్పుకోలు, మరియు విడుదలకున్న ప్రాముఖ్యమును చూచినాము. దీని గూర్చి ఇతరులు సనాతన "సంకుచిత" ఆచారము చేయుచున్నామని అనేక రకములుగా అనుకొందురు. దాని గూర్చి మనము చింతించనవసరములేదు. వారు దేవతల అధిపతియైన బయెల్జె బూలు ద్వారా మనదేవుడు కార్యం చేశాడని కూడా అన్నారు. మనము దేవునిపట్ల, దైవ వాక్యము పట్ల యదార్థముగా ఉండుటను గూర్చి చింతించవలెను. క్రీస్తునందు పాపక్షమాపణను గూర్చి, సువార్త పనిలో ప్రభువుని సంతోష పర్చుటను గూర్చి మనం చూడాలి.

" సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోకరీతిని జ్ఞానులైనను, ఘనులైనను, గొప్ప వంశము వారైనను అనేకులు పిలువబడలేదు గాని ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకము లోనుండు వెర్రి వారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైన వారిని వ్యర్థము చేయుటకు దేవుడు ఏర్పరచుకొని యున్నాడు. ఎన్ని కైన వారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైన వారిని, తృణీకరింపబడిన వారిని, ఎన్నికలేని వారిని దేవుడు ఏరర్పరచుకొని యున్నాడు. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు.

అతిశయించువాడు ప్రభువునందే అతిశయించవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు విమోచనము నాయెను." I కొరింథి: 26-31.